క్లుప్తంగా

పాయితారిలో గ్రామసభ

ఇచ్ఛాపురం రూరల్: పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పీ–4 సర్వే చేపడుతున్నామని డిప్యూటీ ఎంపీడీవో ఎల్.వెంకటరావు అన్నారు. పాయితారి పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం లక్ష్యంగా ఇంటింటా సర్వేను చేపట్టడం జరుగుతుందని అన్నారు. సర్పంచ్ కుందేశి ప్రియా నాయక్, పంచాయతీ కార్యదర్శి గఫూర్, లోపింటి పద్మనాభం పాల్గొన్నారు.

300 మందికి వైద్య పరీక్షలు

సోంపేట: ప్రతీఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులు పేర్కొన్నారు. జింకిభద్ర గ్రామంలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. సుమారు 300 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామ పెద్దలు జుత్తు పురుషోత్తం, ఎం.బుద్దేశ్వరరావు, పి.గిరి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

సోంపేట: గ్రామాల్లో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సోంపేట సీఐ బి.మంగరాజు కోరారు. సోంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళ పోలీసులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నారీశక్తి యాప్, మహిళల భద్రత కోసం ఉన్న చట్టాల గురించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎస్సై వి.లోవరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డు టీచర్ ఔదార్యం

కంచిలి : కంచిలి మండలం కుత్తుం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన భోజనం ప్లేట్లు, గ్లాసులను రిటైర్డు ఉపాధ్యాయుడు ఇప్పిలి లక్ష్మీనారాయణ బుధవారం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు పడుతున్న ఇబ్బందులను చూసి వీటిని సమకూర్చినట్టు దాత చెప్పారు. గ్రామపెద్ద సనపల కామేష్ పాల్గొన్నారు.

‘చెరువు గర్భాన్ని కబ్జా చేస్తున్నారు’



పెద్ద చెరువులో కబ్జాలను చూపిస్తున్న సర్పంచ్ సంజీవరావు తదితరులు

టెక్కలి: కోటబొమ్మాళిలో పెద్ద చెరువు గర్భాన్ని టీడీపీ నాయకులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు ఆరోపించారు. చెరువును టీడీపీ నాయకులు కబ్జా చేస్తున్నారని గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు బుధవారం తెలిపారు. ఆతరువాత ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ టీడీపీ నాయకులు చెరువు గర్భాన్ని కబ్జాలు చేసి నిర్మాణాలు చేసుకోవడంతోపాటు మిగిలిన స్థలాన్ని ఆక్రమిస్తూ అద్దెలకు ఇచ్చుకుంటున్నారని అన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నారని చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడు సొంత మండలంలోనే చెరువు కబ్జాలు జరుగుతుంటే పట్టవా అని ప్రశ్నించారు.

ఉచిత వైద్య శిబిరం

ఇచ్ఛాపురం టౌన్ : పట్టణంలో జేసీఐ, ఓం శుభం మెడికల్ ఆధ్వర్యంలో బుధవారం గైనిక్, ఐవీఎఫ్ వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ దీపికపాడి, మోహన్ 22 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. జేసీఐ అధ్యక్షులు కె.జయదేవ్, సెక్రటరీ మోహన్, వెంకటేష్, సంతోష్ సాహు, షణ్ముఖ డిల్లేష్ పాల్గొన్నారు.

వీఆర్వో సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్‌కుమార్

కాశీబుగ్గ: వీఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొర్ల శ్రావణ్‌కుమార్ ఎన్నికయ్యారు. పలాస రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సంఘ ఎన్నికలో జిల్లా అధ్యక్షునిగా వేణుగోపాలరావు, కార్యవర్గ సభ్యులుగా ప్రసాద్, అప్పారావు, కాళిదాసు, రమణ, ఉషా, శారద, భీమారావు, సింహాచలం నియమితులయ్యారు.

సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడికి సత్కారం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా దడియాల నరసింహులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలాసలోని నెహ్రూపార్కులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నరసింహులును వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుశ్శాలువతో సత్కరించి అభినందించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత రేపు

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ లైన్ల మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఈ నెల 25న విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఈఈ యగ్నేశ్వరరావు బుధవారం తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అక్కుపల్లి, గరుడబద్ర, రాజాం, మోట్టూరు, బాతుపురం తదితర గ్రామాలకు సరఫరాను నిలిపి వేస్తామని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.



టెక్కలి: ముఖలింగాపురం పంచాయతీలో ‘బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ’పై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కంచిలి: కొల్లూరులో క్యూ ఆర్ కోడ్ కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



కోటబొమ్మాళి మండలం పెద్దబమ్మిడిలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

చంద్రబాబు మోసాలను ప్రజలు గమనించాలి

ఎన్నికల సమయంలో లేనిపోని హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలు గమనించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ‘బాబూ ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’ కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. సూపర్ సిక్స్‌తోపాటు 143 హామీలను ఇచ్చిన చంద్రబాబు వీటిలో ఎన్ని అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఎన్నికల హామీల వివరాలతో ఉన్న క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేశారు.



కంచిలి: జాడుపూడిలో ప్రజలకు క్యూఆర్ కోడ్ పత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు



నందిగాం: దేవళభద్రలో చంద్రబాబు మోసాలను మహిళలకు వివరిస్తున్న పేరాడ తిలక్

కంచిలి: జాడుపూడి గ్రామంలో ‘బాబు ష్యూరిటీ మోసం–గ్యారెంటీ’ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన వైనాన్ని ప్రజలకు వివరించారు. జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, నాయకులు పలికల జయరాం, జామి నూకయ్య, పిలక క్రిష్ణారావు, జామి నీలంబరం, పిలక సోమేశ్వరరావు, కొణపల సురేష్, బెందాళం శోభన్‌బాబు పాల్గొన్నారు.

నందిగాం: ఎన్నికల ముందు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చంద్రబాబు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. దేవళభద్ర, ప్రతాపవిశ్వనాథపురం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను, ఆయా కుటుంబాలు నష్టపోయిన మొత్తాన్ని వివరించారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి యర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, సర్లాన బైరాగి, కోనారి రామారావు, కణితి నారాయణమూర్తి, సర్లాన విలాసరాణి, పోలాకి మోహనరావు, తమిరె రాజు, అంబోడి విష్ణు, బొంగి హనుమంతురావు, పాందల లచ్చయ్య, దీర్ఘాశి క్రిష్ణారావు, తమిరె దేవేంద్ర, టి.రామారావు, జీరు లక్ష్మణరెడ్డి, బాలక ప్రభాకర్, అట్టాడ అప్పన్న, నడుపూరు రాంబాబు, కూను నారాయణ, కురమాన మోహనరావు, సర్లన రవి, శ్రీనివాసరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కవిటి: పెద్దకర్రివానిపాలెం మత్స్యకార గ్రామంలో ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియ విజయ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. స్థానికులు మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్ల రాయితీ రాలేదని, తల్లికి వందనం డబ్బులు కొందరికే పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీలు పి.నేతాజీ, కె.గోపయ్య, నారాయణస్వామి, పి.నీలాచలం, జల్లు యుగంధర్, ఎన్ని అశోక్, పాండవ శేఖర్, పి.జయరావు, వై.నీలయ్య, దుద్ది ధర్మారావు, గండుపల్లి హనుమంతు, చీకటి భూషరాజు పాల్గొన్నారు.



కవిటి: పెద్దకర్రివానిపాలెం సభలో మాట్లాడుతున్న సమన్వయకర్త విజయ

మందస: హోన్నాలీ గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పర్యటించి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను స్థానికులకు వివరించారు. సూపర్‌సిక్స్ పేరుతో మోసగించిన కూటమి ప్రభుత్వానికి తగిన సమయంలో గుణపాఠం చెప్పాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. గ్రామ సర్పంచ్ అనుసూయ చౌదరి, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల మల్లికో, మండల పార్టీ అధ్యక్షులు దల్లీ జానకీరావు, ఎంపీపీ డొక్కరి దానయ్య, నాయకులు చింతాడ గణపతి, వైకుంఠరావు, పీతాంబరం, బత్తిన వెంకటేష్, కర్రి గోపాల్, సిందిరి జగన్, సురేష్ పాణిగ్రహి, బృందా, సవర రాము, శనాపతి దివ్య, దున్న హరికృష్ణ, చంద్రశేఖర్, జీవన్, తలగాన శేఖర్, గున్న రమణ, బొంగి రమణ, సుభాష్ లెంక, సార రవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



మందస: హోన్నాలీలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న నాయకులు

సూపర్ సిక్స్ అంటూ మోసం



సంతబొమ్మాళి: ఆర్.హెచ్.పురంలో చంద్రబాబు మోసాలతో కూడిన కరపత్రాలను ప్రదర్శిస్తున్న నాయకులు

సంతబొమ్మాళి: ఆర్.హెచ్.పురం, జగన్నాథపురం, పాలతలగాం పంచాయతీల్లో ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’ కార్యక్రమం జరిగింది. కూటమి సర్కార్ రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, మత్స్యకారులకు చేసిన మోసాలను ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ నాయకులు వెళ్లి వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ ఎన్ని మన్మథరావు, జోగి రాములమ్మ, నకిట్ల అప్పన్న, ఎంపీటీసీ సభ్యుడు జె.ఎస్.రాజు, నాయకులు మేరుగు అప్పారావు, నక్క భీమారావు, మార్పు నాగభూషణరావు, సురాడ రాజారావు, అట్టాడ అప్పలనాయుడు, ఉప్పాడ లోకనాథం, సక్కెట్ల నరేష్, ముద్దపు ఆనంద్, బి. సీతారాం. టంకాల మోహన్‌రావు, కొమర రామారావు, కె.ముసలయ్య పాల్గొన్నారు.

మోసగించడమే చంద్రబాబు నైజం



వజ్రపుకొత్తూరు: యూఆర్‌కేపురంలో చంద్రబాబు మోసాలను మహిళలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వజ్రపుకొత్తూరు: ఉద్దానం రామక్రిష్ణాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. అబద్ధపు హామీలతో గద్దెనెక్కి తరువాత మోసం చేయడమే సీఎం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలను కోరారు. మహిళలు, వృద్ధులతో మాట్లాడి రైతు భరోసా, ఆడబిడ్డ నిధిపై కూటమి ప్రభుత్వం, చంద్రబాబు చేసిన నమ్మక ద్రోహాన్ని వివరించారు. పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు, యూఆర్‌కేపురం సర్పంచ్ చింత హేమారావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి దున్న బాలరాజు, మండల గ్రీవెన్స్ విభాగం నేత ఇరోతు హేమంతరాజు, పార్టీ క్రియాశీలక నేతలు మద్దిల హరినారాయణ, గొరకల విశ్వనాథం, మామిడి భాస్కరరావు, దున్న లోకనాథం, క్లస్టర్ ఇన్‌చార్జి సొదాల వెంకన్న, పొల్లాడ సర్పంచ్ అట్టాడ గోవిందరావు, దున్న తిరుపతిరావు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురంలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు పెరిగిపోయాయని, ఖరీఫ్ సీజన్ వచ్చినప్పటికీ అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్‌లు పిట్ట రుక్మిణీ, దుక్క ధనలక్ష్మి, గుజ్జు డిల్లీరావు, నాయకులు నర్తు శివాజీ, కారంగి మోహనరావు, ఆశి పురుషోత్తమరెడ్డి, పిట్ట విశ్వనాథం, పిట్ట బాలయ్య, ఎం.వలసయ్య, ఇసురు యాదవరెడ్డి పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 28, 29 వార్డుల్లో ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించి టీడీపీ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బోర క్రిష్ణారావు, పట్టణ ఉపాధ్యక్షుడు గుజ్జు జోగారావు, 28వ వార్డు కౌన్సిలర్ బోనెల చంద్రమ్మ, 29వ వార్డు ఇన్‌చార్జి తూముల శ్రీనివాసరావు, మేధావి వర్గం అధ్యక్షుడు పి.వి.సతీష్‌కుమార్, నాయకులు మార్పు రాము, బోనెల గణపతి, కౌన్సిలర్లు సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, దున్న నిర్మల, పిచ్చుకల అజయ్, కర్రి మాధవరావు, పప్పల ప్రసాదరావు, నాయకులు మల్లా సురేష్, బిరాటి వల్లభరావు, రంది రాజారావు, వాయిలపల్లి శ్రీనివాస్, కొంచాడ రాజాశ్రీకాంత్, పాలక మినర్వ, తలగాన కిశోర్, సోమేశ్, రాజేష్ పాల్గొన్నారు.



కాశీబుగ్గ: మహిళకు చంద్రబాబు మోసాల పత్రాలు అందజేస్తున్న పట్టణ పార్టీ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: మోటూరు,గుణుపల్లి గ్రామాల్లో కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించి కూటమి సర్కార్ వైఫల్యాలను స్థానికులకు వివరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తిర్రి రాజారావు, మండల విప్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తిర్రి గుణ, కామేశ్వరి, జోగి అప్పారావు, డొంక విద్యాసాగర్ ఉన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: గుణుపల్లిలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తున్న మహిళ

సక్రమంగా క్వారీ నిర్వహించాలి

● ఆర్డీవో కృష్ణమూర్తి

టెక్కలి: ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా క్వారీని నిర్వహించాలని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి స్పష్టం చేశారు. లింగాలవలస పంచాయతీ సార్లిగాం సమీపంలోఎంఎస్‌పీ గ్రానైట్ క్వారీ నిర్వహణపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆర్డీవోతోపాటు కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కరుణశ్రీ, మైనింగ్ ఏడీ విజయలక్ష్మి సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. తమ పంచాయతీ పరిధిలో మినరల్ సెస్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. క్వారీలో స్థానికులకు ఉపాధి కల్పించాలని, క్వారీ నిర్వాహణలో భాగంగా వాహనాల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరారు. అనంతరం ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధి విషయంలో నిధుల కేటాయింపుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పంచాయతీ పెద్దలు సంపతిరావు రాఘవరావు, బొడ్డేపల్లి రామారావు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ జీవితం ఆదర్శప్రాయం

కవిటి: దేశస్వాతంత్ర్య సమరంలో నిరుపమానమైన సేవలందించిన విప్లవవీరుడు చంద్రశేఖర్ ఆజాద్ జీవితం మనందరికీ ఎంతో ఆదర్శప్రాయమైనదని పెద్దఎర్రగోవిందపుట్టుగ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ బెజ్జిపల్లి అన్నారు. బుధవారం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను విద్యార్థులకు వివరించారు.

మున్సిపల్ సమావేశం నుంచి కౌన్సిలర్ల వాకౌట్

● కమిషనర్, ఛైర్మన్లకు డీసెంట్ పత్రాల సమర్పణ



కమిషనర్ రామారావుకు డీసెంట్ లెటర్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు

కాశీబుగ్గ: ప్రజల చేత ఎన్నుకోబడిన తమను కాదని ఎవరో చెప్పిన పనులు చేయడం తగదని పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కమిషనర్ నడిపేన రామారావు ఆధ్వర్యంలో చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన బుధవారం జరిగింది. వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు సభ్యులు మాట్లాడుతూ.. తాము ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు ఆమోదం తెలపకుండా అడ్డుకోవడం తగదంటూ నిరసన తెలియజేశారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కౌన్సిల్ సభ్యులు మూకుమ్మడిగా తయారు చేసిన డీసెంట్ పత్రాలను చైర్మన్ గిరిబాబు, కమిషనర్ ఎన్.రామారావుకు అందజేశారు. సభ్యులు దుర్గాశంకర్ పండా, పిచ్చుక అజయ్, పప్పల ప్రసాద్, మీసాల సురేష్‌బాబు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యవర్గం ఏర్పాటై నాలుగేళ్లు గడిచినా కౌన్సిలర్లు ప్రతిపాదించిన అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. గత సమావేశాల్లో ఆశీలపాట వివరాలు, పారిశుద్ధ్య వాహనాల పరిస్థితి, ఖర్చు వివరాలు, వార్డులలో అభివృద్ధి పనుల జాబితాలను అడిగినప్పటికీ అధికారుల నుంచి ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. వార్డులలో తాము ప్రతిపాదించిన పనులు పక్కన పెట్టి ఎవరో చెప్పిన పనులు అజెండాలో పెట్టి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని, మీరు ఇష్టమెచ్చినట్లు తయారు చేస్తే తాము ఆమోదం తెలపాలా, ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్లు మీ కంటికి ఎలా కనిపిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు తమ వార్డులలో సమస్యలు తమకు చెప్పుకుంటారని.. ఆయా సమస్యలపై అక్కడ అభివృద్ధి పనులపై ప్రజలు కోరుకునే విధంగా తాము ప్రతిపాదనలు పంపితే ఆయా అభివృద్ధి పనులు చేయకుండా ఎవరో చెప్పిన పనులు అజెండాలో పెడితే ప్రజలకు తాముఏమి సమాధానం చెప్పుకోవాలన్నారు. అధికారుల తీరుతో తాము వార్డులలో తలెత్తుకొని తిరగలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సైతం కౌన్సిలర్ ప్రతిపా దనలను పక్కన పెట్టి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, వార్డులలో పర్యటించే సమయంలో కూడా తమకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ అధికారుల తీరుకు నిరసనగా తాము వాకౌట్ చేసి డీసెంటట్ తెలియజేస్తున్నామని స్పష్టం చేశారు. దీనిపై కమిషనర్ రామారావు బదులిస్తూ.. తామంతా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కౌన్సిలర్లకు తెలియకుండా ఏపని జరగదన్నారు. చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ.. కౌన్సిలర్ల ప్రతిపాదనతో పాటు గ్రీవెన్స్‌సెల్‌లో వచ్చిన ఫిర్యాదుల మేరకు అన్ని వివరాలతో అజెండా తయారు చేయడం జరిగిందన్నారు. ఆయా పనులు గతంలో కౌన్సిలర్లు ప్రతిపాదించినవేనన్నారు. వైఎస్సార్‌సీపీ సభ్యుల వాకౌట్, పనులు వాయిదా వేయమని చెప్పిన మేరకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి అజెండాలో పొందుపరిచిన 40వ అంశంలో ఉన్న 15 పనులను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

కళతప్పిన చెరువులు!

● మరమ్మతులకు నోచుకోని వైనం
● గండ్లు పడిన కట్టలు
● వర్షాలు పడితే వరద ముంచెత్తే ప్రమాదం



కొరాలీ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క

ఇచ్ఛాపురం రూరల్:

సాగునీటికి ఆధారమైన చెరువులు కళతప్పుతున్నాయి. ఏళ్ల తరబడి కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో పంటల సాగుకు నీరు సక్రమంగా అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్టలు, పంట కాల్వలను బాగు చేయాలని వేడుకుంటున్నారు. చెరువుల నుంచి కాలువల ద్వారా నీటి పారుదల సక్రమంగా కావడం లేదు. చెరువులను బాగు చేయకపోవడం, కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ చేపట్టకపోవడంతో కట్టలకు గండ్లు పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల్లో 512 చెరువులు, కుంటలు, కాలువలు ఉండగా.. వీటి పరిధిలో 14,572 హెక్టార్ల ఆయకట్టు ఉంది. గత ప్రభుత్వ హయాంలో అమృత సరోవర్ పేరిట చెరువులకు మరమ్మతులు చేపట్టడంతో చాలా వరకు బాగుపడ్డాయి. కూటమి ప్రభుత్వం రావడం, చెరువుల అభివృద్ధి, మరమ్మతులను విస్మరించడంతో వీటి పరిస్థితి అధ్వానంగా తయ్యారయ్యావని రైతులు చెబుతున్నారు.

అసంపూర్తిగా పనులు

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమృత సరోవర్ పథకం కింద చెరువులు, కుంటల్లో పూడిక తీతకు, బాగు చేసేందుకు నిధులు కేటాయించారు. ఈ నిధులతో విడతల వారీగా చెరువుల పునఃరుద్ధరణ పనులు చేపట్టారు. వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. దీంతో ఇవి నీటితో నిండుగా ఉండటంతో కొన్ని చెరువుల పనులు మధ్యలోనే నిలిపివేశారు. అయితే మరమ్మతులు చేయించిన అధికారులు తూముల నుంచి పంట పొలాలకు వెళ్లే కాల్వల మరమ్మతులను విస్మరించడంతో చెరువులో నీళ్లు ఉన్నా పంటలకు సాగునీరు తీసుకోని పరిస్థితి నెలకుంది. కాలువలు పూడికపోవడంతో చాలా చెరువుల ద్వారా చుక్క నీరు కూడా ఆయకట్టుకు చేరడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి పథకం ద్వారా పనులకు ఆస్కారం

గత ప్రభుత్వ హయాంలో చెరువులకు మరమ్మతులు చేపట్టడంతో చేపలను పెంచుకునేందుకు అవకాశం ఉండేది. దీంతో మత్స్యకారులు, చేపల పెంపకందారులు ఉపాధి పొందేవారు. ఇప్పుడు వాటి కట్టలకు గండ్లు పడటంతో భారీ వర్షాలకు వరదలు వచ్చి చెరువులు తెగిపోతే చేపలు ఎక్కడ పెంచుకోవాలని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల్లో పూడికతీత, మట్టి తీసినప్పటికీ చెరువుల ద్వారా పంట పొలాలకు వెళ్లే కాల్వల పరిస్థితి దారుణంగా ఉందని రైతులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

పూడికతీతపై దృష్టి సారిస్తాం

ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల పనులు చేయించడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో చెరువులు, కుంటల మరమ్మతులు చేయించలేకపోయాం. చెరువులకు సంబంధించి తూముల రిపేరు, కాలువల్లో పూడిక తీతపై దృష్టి సారిస్తాం. ఇప్పటికే కేసుపురం, బెల్లుపడ చానెళ్ల పరిధిలోని కాలువ పనులు చేయించడం జరిగింది. రైతుల పంట పొలాలకు సాగునీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

– మధుసూదన పాణిగ్రహి, ఏఈ, ఇరిగేషన్‌శాఖ

పూడికతీతకు నోచుకోలేదు



చాలా చెరువులు పూడిక తీతకు నోచుకోలేదు. అదే విధంగా పంట కాలువలు మట్టి, తుప్పలతో నిండిపోయాయి. దీంతో ఆయకట్టుకు సక్రమంగా సాగునీరు అందని పరిస్థితి. బహుదానది పిల్ల కాలువల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ చేపట్టి పొలాలకు సాగునీరు సక్రమంగా పారే విధంగా చర్యలు తీసుకోవాలి.

– బాకి లక్ష్మీనారాయణ, రైతు, బిర్లంగి, ఇచ్ఛాపురం మండలం